

2లో

కాముని చెరువు ప్రధాన కాలువ ద్వారా

## 250 ఎకరాలకు నీటి విడుదల




బుధవారం 07-1-2026 | పేజీలు : 10



2లో

# ఏడుపాయలలో ముగిసిన బహిరంగ వేలం





ఎలాంటి పొరపాట్లకు

# ఆస్కారం ఉండొద్దు

పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక  తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచా యతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల త్వరలోనే జరిగే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు.

2లో



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న పద్మక్క

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 06 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ని వారి వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లిలో మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తన జన్మదినం సందర్భం గా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి కేసిఆర్ ఆశీర్వాదం తీసు కున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పద్మ దేవేందర్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు



**కల్హే ర్. 6. జనవరి ప్రజా జ్యోతి** గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ. పి ఏం. పి.లకు జీవో ఇచ్చి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫిట్ ఇవ్వాలని మీరు నిర్ణయానికిలి తెలంగాణ రాష్ట్రంలో ఉండబడే గ్రామీణ వైద్యులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య 6/ 10 /2009 కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు జీవో నెంబర్ 1273 ఇచ్చి 4 కోట్ల 32 లక్షల రూపాయలు మంజూరు చేసి 37 సెంటర్లో సంవత్సర కాలం శిక్షణ తరగతులు కొనసాగించడం జరిగింది వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం శిక్షణ తరగతులు నిలిచిపోయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది

అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ 428 జీవో ఇచ్చి పది సంవత్సరాలు కాలయాపన చేసి మా వృత్తిని మమ్మలను అగౌరవపరిచి మాకు నిరాశ మిగిల్చారు 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయాసం మేనిఫెస్టోలో 2009 ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేస్తామని తమరు ప్రకటించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ వైద్యులు ఆశలు చిగురించాయి ఆనాటి జీవో 1273 ద్వారా మంచి శిక్షణ సిలబస్ 12900 మందికి శిక్షణ ఇచ్చి ఉన్నందున అదే సిలబస్ను అదే జీవోను కొనసాగించడం మూలంగా అందరికీ ఒకే రకమైన స్ఫూర్తి జ్ఞానం కలిగే అవకాశం ఉంటుంది. మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్టు అవుతుంది కనుక దయచేసి అదే జీవోను అమలు చేయడం మూలంగా గ్రామీణ పేదలకు మరింత వైద్య సేవలు అంది అవకాశం ఉంటుందని తప్పకుండా మీ నిర్ణయానికి మీ ప్రభుత్వానికి మా సంపూర్ణమైన మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాం. చోప్పరి శంకర్ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య.

# ఏడుపాయలలో ముగిసిన బహిరంగ వేలం

**హక్కులను దక్కుంచుకున్న సిల్డ్ టెండర్ దారులు**

మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి) జనవరి 06 : తెలంగాణ లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం కార్యాలయంలో మంగళవారం సీల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. ఆలయ నిర్వహణధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టెండర్ చేపట్టగా 1. దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు 25లక్షల 10వేలక్కు రాజా గౌడ్ నాగసాన్పల్లి ( 2) జాతరలో ఎంటర్టైర్మెంట్ అండ్ ఎగ్జిమీషన్ నిర్వహించుకునే హక్కు 5లక్షల 50వేలకు రామచంద్రారెడ్డి. ( 3). జాతరలో విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేయుట 3లక్షల 84వేలకు శ్రీ వీరభద్ర ఎలక్ట్రికల్స్ (4) జాతరలో టెంట్ మరియు వంట సామాగ్రి సరఫరా చేయుట 3లక్షల 80వేలక్కు. సాయ గౌడ్ యూసుఫ్ పేట్ ( 5) జాతరలో వైట్ పెండల్స్ ఏర్పాటు చేయుట 80వేలక్కు. సాయ గౌడ్ యూసుఫ్ పేట్ ( 6). జాతరలో తడకల పందిర్లు ఏర్పాటు చేయుట 2లక్షల 44వేలకు ఎన్.కవిత బీరంగూడ (7) దేవస్థానం వద్ద అద్దె గదులకు పెయింటింగ్ వేయుట 2లక్షల 30వేలకు నర్సింగరావు లు వీరు దేవస్థానం వద్ద వేలం పాటల్లో హక్కు పొంది ఉన్నారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధి కారి , స్పెషల్ ఆఫీసర్ సహాయ కమిషనర్ సుధాకర్ రెడ్డి , ఆలయ ముఖ్య అర్చక రావికోటి పార్థివ్ శర్మ, దేవస్థానం సిబ్బంది సూర్య శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది, మరియు టెండర్దారులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండొద్దు

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 06: ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు.ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా..ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలన్నారు.



అనంతరం వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను లేవనెత్తిన అంశాలను కలెక్టర్ సమాధానాలతో నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్స్,వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాముని చెరువు ప్రధాన కాలువ ద్వారా 250 ఎకరాలకు నీటి విడుదల

## సర్పంచ్ కోడి గంగారం..

కల్హే ర్. 6. జనవరి ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ ప్రధాన కేంద్రం ఉన్న కామిని చెరువు కుడి పెద్ద కాలువ ద్వారా 250 ఎకరాల నీటిని కల్హే ర్ సర్పంచ్ కోడి గంగారాం మరియు ఉపసర్పంచ్ పెరుమల్ల మహేష్ నీటిపారుదుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో నీటిని విడుదల చేశారు కోడి గంగారం మాట్లాడుతూ నీటిని వృధా కానీయకుండా సరైన పద్ధతిలో నీటిపారుదల శాఖ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని నీటిని వృధా కాకుండా చూసుకోగలరని రైతులకు తెలిపారు. నీటిని కాపాడుకోవడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు అధికారులచే క్రిమిసంహారిక మందులను సరైన మోతాదులో ఉపయోగించుకొని పంట ఎగుమతి పెంచుకోవాలని యువ నాయకుడు ఉపసర్పంచ్ పెరమళ్ళ మహేష్ రైతులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ యువత అభివృద్ధి క్రీడల ప్రోత్సాహమే నా లక్ష్యం

## బ్లాక్ అధ్యక్షులు యేల్లు గారి శ్రీనివాస్ రెడ్డి

కొల్చారం (ప్రజాజ్యోతి), జనవరి 6 : మండలంలోని పైతర గ్రామంలో గత సంవత్సరం 2025 జనవరి నెలలో జరిగిన గ్రామ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలవడం గ్రామ యువతశీదరికీ గర్వకారణ మని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యేల్లుగారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2026 జనవరి నెలలో జరగబోయే క్రికెట్ ప్రారంభోత్సవానికి ముందుగా గ్రామ యువకులందరికీ క్రికెట్ షూస్ (బూట్లు) పంపిణీ చేయడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు.గ్రామ యువత అభివృద్ధి, క్రీడల ప్రోత్సాహమే నా లక్ష్యమని యేల్లు గారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.





## గెలుపు ఓటముల సర్పంచులకు అండగుంట ప్రజా సేవలో నిమగ్నం అవ్వాలి గుట్టపు మచ్చేందర్

నారాయణఖేడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి) బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన గెలుపు, ఓటముల సర్పంచులకు అండగుంటనాని ప్రజా సేవలో నిమగ్నం అవ్వాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుట్టపు మచ్చేందర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం ఖానాపూర్ (బి) గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సాలె హన్మండ్లు ఎన్నికల్లో ఓటమి పాలైన నేపథ్యంలో,ఆయన అధైర్యపడవద్దని,రానున్న రోజుల్లో పార్టీ తరఫున మంచి అవకాశాలు కల్పిస్తామని భరోసాఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి,వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కేడర్ ఎల్లప్పుడూ ధైర్యంగా ఉండాలని, ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్డి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్ణం రాజు,ఉప సర్పంచ్ చాకలి రాజు,బేగారి లక్ష్మయ్య,కుమ్మరి పెంటయ్య,ఇర్ల సాయిలు,చాకలి సంగయ్య,కుమ్మరి హన్మండ్లు,కుమ్మరి ఆంజనేయులు,గంపల విఠల్, హన్మండ్లు,కుమ్మరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీ తీసుకోండి యంత్రాలు పొందండి వ్యవసాయ అధికారి సంగమేశ్వర్



నారాయణఖేడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ పథకం ద్వారా రాయితీపై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పూర్తిగా విని యోగించు కోవాలని మనూర్ మండల విస్తరణ అధికారి సంగమేష్ సూచించారు. మంగళ వారం స్థానిక రైతు వేదికలో ఆయన మాట్లాడుతూ, ఈ పథకం కింద నేల దున్నే యంత్రాలు, పంటలకు మందులు పిచికారీ చేసే యంత్రాలు, విత్తనాలుఉఎరువులు ఒకేసారి వేయు పరికరాలు, గడ్డి కోసే యంత్రాలు, కలుపు తీయు పరికరాలు, నేల మెత్తబెట్టే పరికరాలు, చిన్న సాగు యంత్రాలు, నాగళ్లతో పాటు ఇతర అవసరమైన వ్యవసాయ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళా రైతులు, చిన్న మరియు సన్నకారు రైతులకు యాభై శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు పత్రం, ఆధార్ గుర్తింపు పత్రం నకలు, పట్టాదారు పాస్‌బుక్ నకలు, చక్రాల సాగు యంత్రాలకు సంబంధించిన పరికరాల కోసం వాహన నమోదు పత్రం నకలు, రెండు గుర్తింపు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. అర్హత కలిగిన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పేద విద్యార్థుల సంక్షమం కోసం కృషి

### శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ మిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం
### పేద విద్యార్థులకు చలి నుండి రక్షణగా 200 బ్లాంకెట్స్ అందజేత
### మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలానీ సేవలను కొనియాడిన కలెక్టర్



మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 06 : పేద విద్యార్థుల సంక్షమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంకెట్స్ అందించి తోడ్పాటు అందించిన శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ (ఫ్యాక్టరీ చిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా - వారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంకెట్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు, వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలికాలంలో ఎముకలు, కీళ్ల నొప్పులు ఎక్కువ జాగ్రత్తలు పాటించాలి

## ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి





నారాయణఖేడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి) చలికాలంలో చాలా మందిలో ఎముకలు, కీళ్ల నొప్పులు ఎక్కువగా బదిస్తాయని ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి ఎంబీబీఎస్ ఓఎస్ఎం, ఎంఎస్ ఆర్థో గాంధీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మోకాళ్లు, నడుము, మెడ, భుజాల నొప్పులు వృద్ధులతో పాటు యువతలో కూడా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల కీళ్లలో రక్త ప్రసరణ తగ్గి, కండరాలు గట్టిపడతాయని, దీని కారణంగా నొప్పులు ఎక్కువగా కనిపిస్తాయని డాక్టర్ ఉపేందర్ వివరించారు. ఆర్థరైటిస్, స్లిప్ డిస్క్, సయాటికా, వెన్నెముక సమస్యలు ఉన్నవారిలో ఈ కాలంలో ఇబ్బందులు మరింత పెరుగుతాయని చెప్పారు.

చలికాలంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలు మోకాళ్ల కీళ్ల నొప్పులు వెన్నునొప్పి, నడుము నొప్పి మెడ నొప్పి, భుజాల గట్టిపడటం ఉదయం లేవగానే కీళ్ల గట్టితనం ఆస్టియోఆర్థరైటిస్ సమస్యలు తీవ్రం కావడం నొప్పుల నుంచి ఉపశమనానికి సూచనలు చలికాలంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉదయం లేవగానే తేలికపాటి వ్యాయామాలు చేయాలిచలికి తగినట్టుగా శరీరాన్ని కప్పుకొని ఉంచాలి వేడి నీటితో స్నానం చేయడం మేలు కాల్షియం, విటమిన్ డి ఉన్న ఆహారం తీసుకోవాలి ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం మానుకోవాలి నొప్పులు ఎక్కువైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి చలికాలంలో స్వీయ వైద్యం ప్రమాదకరమని, నొప్పుల పేరుతో ఇష్టానుసారంగా మందులు వాడటం వల్ల సమస్య మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సమయానికి వైద్య సలహా తీసుకుంటే ఎముకల, కీళ్ల సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు.




## రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ః రోడ్ సురక్ష అభియాన్ నర్సాపూర్ జనవరి 06 (ప్రజాజ్యోతి) రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై కంకణబద్ధులు కావాలని నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది స్వరూప రాణి, ఎస్సై రంజిత్ కుమార్ కోరారు. నర్సాపూర్ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో 'రోడ్ సురక్ష అభియాన్ల ప్రత్యేక ప్రచార కార్యక్రమం మంగళవారం పట్టణంలోని బస్ స్టాప్ కూడలిలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతే వారిపై ఆధారపడ్డ కుటుంబాలు వీధిన పడతాయనన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే యజమానులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేటలో కాలేజ్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే ను కలిసిన మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ యువత అధ్యక్షులు సంతోష్ రావు



కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 06 : వాణిజ్య వ్యాపార కేంద్ర మైన రంగంపేటలో విద్యార్థులు, విద్యార్థి నిలకు సౌఖర్యంగా ఉండేందుకు జూనియర్ కళాశాలను మంజూరు చేయాలనీ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి ని మర్యాదపూర్వకంగా మాజీ జెడ్పిటిసి అరిగే రమేష్ మరియు బి ఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావులు కలిసి నట్టు తెలిపారు. కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డిని కోరితే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పోలీస్ నరేందర్ ఖేడ్ ప్రాంత ప్రజలకు అందించిన ప్రేమ సేవ త్యాగం వెలకట్టలేనిది





నారాయణఖేడ్ జనవరి 6 ప్రజా జ్యోతి పోలీస్ నరేందర్ ( నరహరి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గ ప్రాంత ప్రజలకు అందించిన ప్రేమ, సేవ, త్యాగం పేగు బంధం కన్నా గొప్పదని, ప్రజలకు ఆదరించిన తీరు వెలకట్టలేనిదని ప్రజల హృదయాల్లో తీపి జ్ఞాపకంలా జీవితాంతం దాచుకునే విధంగా మహోన్నత వ్యక్తులలో ఆయన ఒకరిలా మిగిలిపోయారు. సిద్దిపేట ప్రాంతంలో పుట్టి పోలీసు వృత్తిలో చేరి నారాయణఖేడ్ ప్రాంత నిరుపేద కుటుంబాలకు తండ్రిలా సేవలందించడం ఆయనకే సొంతం. ఉదయ్ హెల్పింగ్ ఫౌండేషన్ స్థాపించి నిరుపేద కుటుంబల వధూవరులకు కాళ్ల మెట్టెలు, పుస్తెలతాడు, ఆర్థిక సహాయం అందించే గొప్ప త్యాగమూర్తి పోలీస్ నరేందర్ ( నరహరి )_ దక్కింది. కరోనా సమయాల్లో కరోనా రోగి అని చూడకుండా చేతులో చేయి ఇచ్చి అండగా ఉంటానని ఆర్థిక సాయం చేసి చిరునవ్వుతో పలకరించే గొప్ప మనసున్న మాతృ మూర్తిగ ఈ ప్రాంతం లో పేరు చెప్పుకున్నారు. దేవాలయాల్లో అన్నదానం కోసం సాయం చేయడం, విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం,ప్రజల కష్ట సమయాల్లో అండగా ఉండడం, నిరుపేద విద్యార్థుల పై చదువు కోసం అండగా ఉండడం, వృద్ధులకు, వితంతువులకు, తల్లి దండులు మరణించిన చిన్న పిల్లలకు ఆర్థిక సాయం అందించడం, మతి స్థితం లేకుండా రోడ్లపై తిరిగే వాళ్ల కోసం బట్టలు అందించడం, ఆహారం అందించడం, యువతకు సన్మార్గంలో నడిపించడం, సమాజ హితం కోసం ఆయన అందించిన సేవల మదిలోన విడరాని బంధంల మిగిలిపోయింది.జనవరి 28 ఉదయం 10 గంటలకు సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ కు బైక్ పై వెళు తుండగా సడన్ గా శునకం ను ఢీకొనడంతో తలకు బలమైన గాయం అవడంతో తీవ్ర రక్తస్రావం అయి కోమల్లోకి వెళ్లిపోవడంతో హుటాహుటిన హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో వ ృత్తులతో పోరాడుతు బ్రెయిన్ డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో పోలీస్ నరేందర్ అవయవలు లీవర్, హార్ట్, లంగ్స్, కిడ్నీస్, పంక్రీస్, ఇంట్రస్టీన్లి దానం చేశారు. నేడే దశ దినకర్మ అభిమానులకు కుటుంబ సభ్యుల ఆహ్వానం కార్యస్థలం కుబేర అపార్టైంట్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సిద్దిపేట జిల్లాదానం చేసి ప్రాణదాతలు అయ్యారు. పోలీస్ నరేందర్ ఒక పక్క జీవం పోతుంటే అవయవలు దానం చేసి మానవత్వం చాటుకున్న త్యాగల కుటుంబం గ పేరు తెచ్చుకున్నారు.

## శ్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో విధుల నిర్వాహణపై తీవ్ర ఆరోపణలు




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జనవరి 6**

వెల్దుర్తి శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో విధుల నిర్వాహణపై తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో ఏపిఎం అధికారి సమయానికి విధులు నిర్వహించడం లేదని మహిళా సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి అధికారి ఎప్పుడు వస్తున్నాడు? ఎప్పుడు వెళ్తున్నాడు? ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొని ఉందని, ఎప్పుడూ చూసినా ఏపిఎం కుర్చీ ఖాళీగానే దర్శనమిస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివిధ గ్రామాల నుంచి కార్యాలయానికి వచ్చే మహిళా సమైక్య సభ్యులకు అధికారి కనిపించకపోవడంతో కీలక పనులు పెండింగ్‌లోనే నిలిచిపోయి ఉంటాయని, దీనివల్ల సమైక్య కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. పథకాల సమాచారం లభించకపోవడంతో మహిళల ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాసేవ కోసం నియమితులైన అధికారులు ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ సమస్యలకు పరిష్కారం ఎక్కడ దొరుకుతుందని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,ఏపిఎం గైర్హాజరుపై తక్షణ విచారణ చేపట్టాలని, రోజూ కార్యాలయానికి హాజరు అయ్యేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని,మహిళా సమైక్య కార్యకలాపాలకు ఆటంకం కలిగించిన వారిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మహిళలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ ను, సభ్యులను సన్మానించినా బీఎస్పీ మోహన్



రాయికోడ్ జనవరి 6 (ప్రజా జ్యోతి) రాయికోడ్ మండల నూతన ప్రెస్ క్లబ్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సంగారెడ్డి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పిప్పడ్ పల్లి మోహన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నదరి రమేష్ మరియు సభ్యులను శాలువలతో సన్మానించి అభినందించారు. అందరూ ఏకతాటిపై వుంటూ సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను అరికట్టేలా వార్తలను రాష్ట్ర,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ జర్నలిజం వృత్తికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.